క్లుప్తంగా

వాహనాల వేలం ద్వారా రూ.7.44 లక్షల ఆదాయం

హుజూర్‌నగర్ : వాహనాల వేలం ద్వారా రూ.7.44 లక్షల ఆదాయం లభించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ తెలిపారు. హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన 36 వాహనాలకు మంగళవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాహనాల వేలానికి ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.2.51 లక్షలు కాగ జీఎస్టీతో కలుపుకుని రూ.7.44 లక్షలు ఆదాయం లభించిందని తెలిపారు. అనుకున్న దానికంటే 309 శాతం అధికంగా ఆదాయం వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి, డీటీఎఫ్ సీఐ మల్లయ్య, ఎస్‌ఐలు జగన్, వెన్నెల, దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి రథం బహూకరణ



రథం తయారు చేసిన మేస్త్రీని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయానికి మంగళవారం మాజీ సర్పంచ్ దేవరం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం కుమార్తె, అల్లుడు గజ్జెల అనూష-సంతోష్‌రెడ్డి దంపతులు, మనుమడు రిషిక్ రెడ్డి.. రూ.1.50 లక్షల విలువ గల రథాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా రథం తయారు చేసిన మేస్త్రీలను కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తూముల వీరస్వామి, గంధం అంజయ్య, గ్రామపెద్దలు ఉప్పుల జానకిరెడ్డి, వేట సైదారావు, శర్మ, పీవీడీ.ప్రసాద్, ఎల్‌వీ.ప్రసాద్, పోటు రామకృష్ణ పాల్గొన్నారు.

రామచంద్రాపురంతండా వాసికి పీహెచ్‌డీ పట్టా



పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న సైదానాయక్

మఠంపల్లి : మండలంలోని రామచంద్రాపురం తండాకు చెందిన అంగోతు సేవ్యా కుమారుడు సైదానాయక్‌కు రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్‌లో గల భగవంత్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా లభించింది. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో ఆధారిత ఎల్‌టీఈ అధునాతన 5జీ కమ్యూనికేషన్ కోసం యాంటెన్నా డిజైన్‌పై ప్రొఫెసర్ వీరేంద్ర కుమార్‌శర్మ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను సైదా నాయక్‌కు యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసింది. మారుమూల గిరిజన తండాలోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సైదానాయక్ పీహెచ్‌డీ పట్టా సాధించడం పట్ల పలువురు గిరిజన నాయకులు ఆయనను అభినందించారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

మఠంపల్లి : గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన శక్తి మండల అధ్యక్షుడు ఈశ్వర్‌నాయక్ కోరారు. ఈమేరకు మంగళవారం మఠంపల్లి తహసీల్దార్ ఎల్ మంగకు ఆ సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి మాలోతు నరసింహనాయక్, నాయకులు బానోతు కొండానాయక్, భూక్యా నరేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై సిబ్బందికి శిక్షణ

హుజూర్‌నగర్‌రూరల్ : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ నుంచి అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ పద్మ, పీహెచ్‌ఎన్‌ఓ నూర్జహాన్, హెచ్‌ఏ ఇందిరాల రామకృష్ణ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను క్రమబద్ధీకరించాలి

గరిడేపల్లి : ఆశా వర్కర్లను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లు చేసిన సర్వే బిల్లులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి బువ్వమ్మ, కడప నాగమణి, జయమ్మ, సుధా, ప్రమీల, భవాని, వెంకటమ్మ, సుజాత, అశ్విని, ఉమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ అస్తవ్యస్తం



బరాఖత్‌గూడెంలో సర్వీస్ రోడ్డు వెంట మూత లేకుండా ఉన్న డ్రెయినేజీ



మునగాలలో చెత్తాచెదారంతో పూడిపోయిన డ్రెయినేజీ

- చెత్తాచెదారంతో పూడిన కాలువలు
- పలుచోట్ల పగిలిపోయిన మూతలు
- దోమల వ్యాప్తితో ఇబ్బందులు
- అనేక ఏళ్లుగా అటువైపు చూడని జీఎమ్మార్ సంస్థ అధికారులు

మునగాల : మండల కేంద్రంతో పాటు బరాఖత్‌గూడెం, మాధవరం గ్రామాల్లో జాతీయ రహదారికి పక్కన సర్వీస్ రోడ్డు వెంట గల డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా మారాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సుమారు పది ఏళ్ల క్రితం జీఎమ్మార్ సంస్థ ఈ డ్రెయినేజీలను నిర్మించింది. కానీ ఏళ్ల తరబడి డ్రెయినేజీలో పూడిక తీయడమే మరవడంతో చెత్తచెదారంతో నిండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. మురుగు నీరు పారే పరిస్థితి లేదు. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో డ్రెయినేజీల వెంట నివాసాలు, దుకాణాలు వారి బాధ వర్ణనాతీతం. అంతేకాకుండా పలు ప్రాంతాల్లో డ్రెయినేజీపై మూతలు పగిలిపోయాయి. అయినా తిరిగి మూతలు ఏర్పాటు చేసిన నాథుడే లేరు. దీంతో పలువులు డ్రెయినేజీలో పడి గాయాలపాలవుతున్నారు. ఇక పలు గ్రామాల్లో వీధి కంటే ఎత్తులో కాలువ నిర్మించడంతో మురుగునీరు ప్రవహించే వీలు లేకుండా పోయింది. ఇప్పటికైనా జీఎమ్మార్ సంస్థ సిబ్బంది స్పందించి డ్రెయినేజీలపై మూతలు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పూడిక తీయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పూడిక తీయడం లేదు



మా గ్రామంలో సర్వీస్ రోడ్డు వెంట ఉన్న డ్రెయినేజీలో ఏళ్ల తరబడి పూడిక తీయడం లేదు. దీంతో చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వస్తోంది. దోమల బెడద ఉంది. రోడ్డు వెంటే మా ఇల్లు, వెల్డింగ్ షాపు ఉంది. దీంతో నిత్యం అవస్థలు పడుతున్నాం. తక్షణమే డ్రెయినేజీలో చెత్తాచెదారం తొలగించి వాటిపై మూతలు ఏర్పాటు చేయాలి.

– ఇనుగుర్తి వీరాచారి, బరాఖత్‌గూడెం

కేవీకేలో డీలర్లకు దేశీ కోర్సు ప్రారంభం



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో గల శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రంలో సూర్యాపేట జిల్లాకు చెందిన ఎరువులు, పురుగు మందుల డీలర్లకు ఆత్మ సూర్యాపేట, సమేతి, మేనేజ్ హైదరాబాద్ వారి సహకారంతో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న దేశీ కోర్సును మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి.. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ శిక్షణతో రైతులు సాగులో ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వవచ్చన్నారు. ఈ దేశీ కోర్సు డీలర్లకు ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతరం దేశీ ఫెసిలిటేటర్ పి.శంకర్‌రావు మాట్లాడుతూ.. ఈ శిక్షణలో డీలర్లకు థియరీతో పాటు క్షేత్రస్థాయిలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్‌కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు సీహెచ్.నరేష్, కిరణ్, నరేష్, ఆదర్శ్, మాధురి, డీలర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశుసంపదను కాపాడుకోవాలి

- జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు



మందులు అందజేస్తున్న జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు, మైహోం అధికారులు

మఠంపల్లి : గ్రామాల్లో పశు సంపదను కాపాడుకోవాలని సూర్యాపేట జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మఠంపల్లి మండలం చౌటపల్లిలో స్థానిక మైహోం సిమెంట్స్ పరిశ్రమ, జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకూ పశుసంపద తగ్గిపోవడం బాధాకరమన్నారు. పశువులకు పచ్చిగడ్డే బలమైన ఆహారమని తెలిపారు. ప్రతిఏటా పశువైద్య శిబిరం నిర్వహిస్తున్న మైహోం సిమెంట్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పశువుల యజమానులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుమ్మరికుంట్ల లక్ష్మీ వెంకటనారాయణ, మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, మాజీ సర్పంచ్ కృష్ణవేణినరేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొండేటి రాంరెడ్డి, పశువైద్యులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రమేష్‌నాయక్, డాక్టర్ శైలజా, డాక్టర్ శ్రావణి, పంచాయతీ కార్యదర్శి మద్దుల వెంకటేశ్వర్లు, పరిశ్రమ మైన్స్ జీఎం శ్రీనివాసరావు, ఏజీఎం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘంలో అవకతవకలపై విచారణ



పీఏసీఎస్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న డీజీఎం ఉపేందర్‌రావు

మునగాల : మండలంలోని తాడువాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవకతవకలపై నల్లగొండ కోఆపరేటీవ్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్.ఉపేందర్‌రావు మంగళవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన ఆయన మాట్లాడుతూ.. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని, పలువురి రైతుల రుణాలకు సంబంధించి చెల్లింపులు సక్రమంగా చేపట్టలేదని సిబ్బందిపై ఆరోపణలు రావడంతో సమగ్రంగా విచారించి పలు అవకతవకలను గుర్తించినట్లు తెలిపారు. మున్ముందు ఇలాంటి పొరపాట్లు జరగకుండా సిబ్బందితో లిఖితపూర్వక హామీ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంటన బ్యాంకు సిబ్బంది వెంకటనారాయణ, హరిబాబు, సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, సీఈఓ నాగేందర్, కోటయ్య, ఫర్వీనా ఉన్నారు.

కమనీయం.. స్వామివారి కల్యాణం



పార్వతి జడల రామలింగేశ్వరస్వామి కల్యాణంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు



వేడుకకు హాజరైన భక్తులు

గరిడేపల్లి : మండలంలో పొనుగోడు గ్రామ శివారులో గల శ్రీ స్వయంభు పార్వతి జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని మంగళవారం కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పలువురు భక్తులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు.. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. కార్యక్రమంలో పల్లా యాదగిరి, బొడ్డు వీరబాబు, ఆనంతు అంజయ్య, చామకూరి భవాని, పల్లా లక్ష్మి, బత్తిని సైదులు, జోగు శ్రీనివాసరెడ్డి, బల్గూ సుధాకర్, సాముల వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథ సప్తమి వేడుకలు



మట్టపల్లిలో రథంపై స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు



చిలుకూరు : అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



హుజూర్‌నగర్‌రూరల్ : ఆంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని రథంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రవేశం అనంతరం నీరాజన మంత్ర పుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు ఈఓ నవీన్ , అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, వేదవిద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

బూరుగడ్డ ఆలయంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయం, గోపాలపురంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓలు ఎంపి లక్ష్మణరావు, చలపతి, అర్చకులు అలహరి నర్సింహాచార్యులు, ముడుంబై హరీష్‌కుమార్ చార్యులు, అన్వేష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు : మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున గల అభయాంజనేయస్వామి ఆలయం, బస్టాండ్ సెంటర్ ఆవరణలోని వీరాంజనేయస్వామి ఆలయం, చెన్నకేశవ ఆలయంలో మంగళవారం రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజారులు సిరికొండ అనంతకృష్ణామాచార్యులు, రజినీకాంత్ ఆచార్యులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పేదలకు లబ్ధి చేకూరేలా కేంద్ర బడ్జెట్



నేరేడుచర్ల : ప్రధాని మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి



గరిడేపల్లిలో..



హుజూర్‌నగర్‌లో..



పాలకవీడులో..

నేరేడుచర్ల : పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరేలా కేంద్ర బడ్జెట్ ఉందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలిలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ఉద్యోగుల జీవితాలను మెరుగుపరిచేందుకు కేంద్రం రూ. 2 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు పన్నుల రాయితీ పెంచిందన్నారు. ఇప్పటివరకు రూ. 3 లక్షలు ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డు రుణ పరిమితిని రూ. 5 లక్షలకు పెంచి కేవలం మూడు శాతం వడ్డీతో ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొణతం నాగిరెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, కాలువ సైదులు, మధు, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, పూర్ణచందర్‌రావు, పరమేష్‌రెడ్డి, నాగయ్య, కిరణ్ తదితరులున్నారు.

బడుగుల సంక్షేమమే ధ్యేయంగా..

గరిడేపల్లి : బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నర్సింగ్ అంజయ్య, పోకల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, పాలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, రావుల ఆంజనేయులు, నర్సింగ్ నాగసైదులు, బాటసారి, సోమయ్య, రమేష్, కృష్ణ, రాజునాయక్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్

హుజూర్‌నగర్ : దేశంలోని సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర బడ్జెట్ ఉందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు అంబళ్ల నరేష్ గౌడ్ అన్నారు. కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం హుజూర్‌నగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్, మట్టంపల్లి మండల అధ్యక్షులు గంగసాని నారపరెడ్డి, బొమ్మనబోయిన వెంకట శివ, జిల్లా నాయకులు డి.రామరాజు, కె.హరీష్, ఇంటి రవి, గుండా గోపి, వి.గోపి, బి.ఉపేందర్, పి.గోపి, యుగేందర్, జె.శ్రీనివాస్, వీరయ్య, తుల్స్యా, సైదా, రామకృష్ణ, లలితమ్మ, భద్రమ్మ, బ్రహ్మచారి, నాగు, శ్రీకాంత్, ప్రభాకర్, సుధీర్, శౌరి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి బీజేపీ కట్టుబడి ఉంది

పాలకవీడు : పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి బీజేపీ కట్టుబడి ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ నరినాయక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పాలకవీడు మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు కాటూరి శేషగిరిరావు, విజయ్, లక్ష్మణ్, శ్రీను, నాగరాజు, ప్రకాష్, కృష్ణారెడ్డి, హుస్సేన్‌నాయక్, నాగేశ్వరరావు, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



కోదాడరూరల్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కోదాడరూరల్ : ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల సభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దుడ్డెల గోపి అన్నారు. మంగళవారం మండలంలోని చిమిర్యాలలో సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కొండా సూర్యం, పుల్లూరి ఏసోబు, సురేష్, కొండా శైలజ, కలకొండ బాలకృష్ణ, దావీదు, సైదులు ఉన్నారు.

'లక్ష డప్పులు, వేలగొంతులు'ను ఏ శక్తీ ఆపలేదు

నడిగూడెం : హైదరాబాద్‌లో ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లక్ష డప్పులు– వేల గొంతుల సభను ఏ శక్తీ ఆపలేదని ఎంజేఎఫ్ కోదాడ నియోజకవర్గ కోశాధికారి మందుల రాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు శాఖ నుంచి అనుమతులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కుంటి సాకులు చూపుతూ అడ్డుపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుపడితే మాదిగలు ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయమన్నారు.

గరిడేపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కల్మలచెరువు గ్రామ అధ్యక్షుడు అమరవరపు నాగేష్ కోరారు. మంగళవారం గ్రామంలో సభ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

డప్పుల పంపిణీ

నడిగూడెం : హైదరాబాద్‌లో ఈ నెల 7న లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమం ఉన్నందున మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు స్థానిక సామాజిక కార్యకర్త వల్లెపు శ్రీనివాస్ రూ.10 వేల విలువ గల డప్పులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల ప్రకాశ్, మాదిగ కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు దున్నా అభిమన్యు, నాయకులు దున్నా లింగయ్య, రవి, శ్రీకాంత్, సామ్యేలు, లక్ష్మయ్య, శ్రీను, గోపి, శ్రీధర్, వంశీ పాల్గొన్నారు.


ఎమ్మార్పీఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

చిలుకూరు : హైదరాబాద్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించబోయే లక్ష డప్పులు– వేల గొంతుల సభకు వెళ్లకుండా మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులను మంగళవారం చిలుకూరు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వదిలేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అరెస్టయిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దెల శ్రీను, కార్యకర్తలు మల్లెపంగు శ్రీకాంత్, గుండెపంగు వెంకటకృష్ణ, మహేష్, అశోక్ ఉన్నారు.

'ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారు'

నడిగూడెం : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాదిగలు రుణపడి ఉంటారని మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. మంగళవారం నడిగూడెంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎస్సీ వర్గీకరణ జరుగుతున్నందున హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎస్సీ వర్గీకరణ కమిటీ చైర్మన్‌గా ఉండడంతో వర్గీకరణ తొందరగా సాధ్యమైతుందన్నారు.

నేరేడుచర్ల మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి మృతి



సీతారాంరెడ్డి (ఫైల్)

నేరేడుచర్ల : నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సీతారాంరెడ్డి (82) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. వారం రోజుల క్రితం ఆయన అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి ఐసీయూలో ఉంటున్న ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృతి చెందారు. ఆయన 1973 నుంచి 1996 వరకు కాంగ్రెస్ పార్టీ నుంచి నేరేడుచర్ల సర్పంచ్‌గా పనిచేశారు. ఏకదాటిగా 23 ఏళ్ల పాటు సర్పంచ్‌గా కొనసాగారు. ఆ సమయంలో ఆయన.. మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డికి అనుచరుడిగా ఉన్నారు. వారి అండదండలతో నేరేడుచర్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. ఆయన హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. కాగా, సీతారాంరెడ్డి అకాల మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, వ్యాపార సంస్థలు, పలు సంఘాల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశా రు. కాగా, తన మనవడు దుబాయ్ నుంచి రావాల్సి ఉండడంతో సీతారాంరెడ్డి అంత్యక్రియలను ఈనెల 6వ తేదీన నేరేడుచర్లలోని హిందూ శ్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం : మండలంలోని రత్నవరంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొలుగూరి నర్సింహారావు, ఉపాధ్యక్షుడిగా విమలపంగు సైదిబాబు, ప్రధాన కార్యదర్శిగా కలకొండ సాల్మన్, కోశాధికారిగా కలకొండ నాగరాజు, కార్యదర్శిగా కాంపాటి ప్రతాప్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషె, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలకోవ గ్రామ అధ్యక్షుడిగా బాలయ్య

మునగాల : మండలంలోని కలకోవలో మంగళవారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు గద్దల అశోక్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాతకొట్ల బాలయ్య, గౌరవ సలహాదారులుగా కుడుముల వీరయ్య, సిర్రా శ్రీను, కుడుముల భిక్షం, ఉపాధ్యక్షులుగా సిర్రా శ్రావణ్‌కుమార్, మునగలేటి నవీన్, మంద రాజేష్, గద్దల శ్రీకాంత్, కార్యదర్శిగా మునగలేటి నగేష్, సహాయ కార్యదర్శిగా పడిసిరి నరసింహారావు, సంయుక్త కార్యదర్శిగా ఉప్పరి నరసింహారావు, కోశాధికారిగా సిర్రవెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, సిర్రా అంజి, బొడ్డుపల్లి మైసయ్య, సాంపంగు రాములు, పాతకొట్ల నరేష్, సత్యం, లక్ష్మీనారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

చిలుకూరు : ప్రతినెలా లబ్ధిదారులకు రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయకుండా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ ధృవకుమార్ హెచ్చరించారు. మంగళవారం చిలుకూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిలుకూరు మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం ఉందని తెలిపారు. ఇప్పటికే దాడులు నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. అయినా గ్రామాల్లో అక్రమాలు ఆడగం లేదన్నారు. రేషన్ షాపుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, సీనియర్ అసిస్టెంట్ పుష్పా, ఆర్ఐ మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి



నడిగూడెం : శ్రీరంగాపురంలో తాగు నీటి ట్యాంకును పరిశీలిస్తున్న ఎంపీఓ విజయలక్ష్మి

మోతె : వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని అప్పన్నగూడెం, రావిపహాడ్, సిరికొండ గ్రామాల్లో ఎంపీడీఓ పర్యటించి తాగునీటి ట్యాంకులను పరిశీలించారు. రావిపహాడ్‌లో ఒక బోరు మోటారు మరమ్మతు చేయించాలని, గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రెండు మూడు రోజులకొకసారి వస్తున్నాయని గ్రామ కార్యదర్శి తిరుపతి ఈ సందర్భంగా ఎంపీడీఓకు తెలిపారు. గ్రామాల్లో దోమల బెడద ఉందని దోమల మందు పిచికారీ చేయించాలని, భగీరథ నీరు ప్రతిరోజూ వచ్చేలా చూడాలని గ్రామస్తులు ఆయనను కోరారు. పంచాయతీ కార్యదర్శి సంపత్, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాపై ముందస్తు చర్యలు

నడిగూడెం : వేసవిలో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీఓ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని చాకిరాల, శ్రీరంగాపురం గ్రామాల్లో మిషన్ భగీరథ ట్యాంకుల పైపులైన్లను పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట శ్రీరంగాపురం గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్.బి.అఖిల, పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష, తదితరులు ఉన్నారు.